ట్రాన్స్‌జెండర్.. ఎన్నికల అంబాసిడర్

గ్రూప్-1 ప్రత్యేకం

1. తెలంగాణలో ఇటీవల కనుగొన్న పురావస్తు అవశేషాలకు సంబంధించి కింది వాటిలో సరైనది ఏది?
అ) సిద్దిపేట జిల్లాలోని మల్యాల గ్రామం వరి పొలాల్లో వెయ్యేండ్ల నాటి భారీ ద్వారపాలక విగ్రహం కనుగొన్నారు
ఆ) ములుగు జిల్లాలో ఎండిపోయిన వాగు ఇసుకలో పాత రాతియుగానికి చెందిన క్వార్ట్‌జైట్ రాతి గొడ్డలిని కనుగొన్నారు
ఇ) భద్రాద్రి కొత్తగూడెం దామరతోగులో జంతువుల చిత్రాలు గల రెండు కొత్త రాక్ ఆర్ట్ (రాతి చిత్రకళ) ప్రదేశాలను కనుగొన్నారు
ఈ) పైవన్నీ సరైనవే

2. పాండవుల గుట్టకు సంబంధించి సరికానిది ఏది?
అ) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (G.S.I) 'జియో హెరిటేజ్ సైట్'గా గుర్తింపు పొందిన తెలంగాణలోని ఏకైక ప్రాంతం
ఆ) ఈ గుట్టలు పాత రాతియుగం నుంచి అన్ని చారిత్రక కాలాలకు చెందిన ఎన్నో రాతి చిత్రకళ (రాక్ ఆర్ట్) ప్రదేశాలకు నిలయంగా ఉన్నాయి
ఇ) ఇటీవల పాండవుల గుట్టకు 'జియో హెరిటేజ్ సైట్' గుర్తింపును యునెస్కో అందించింది
ఈ) పాండవుల గుట్టలు హిమాలయల కంటే పురాతనమైనవి

3) గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ప్రదర్శించిన రాష్ట్ర శకటం పేరు?
అ) 'జయ జయహే తెలంగాణ'
ఆ) మముగన్న తల్లి తెలంగాణ
ఇ) నవ తెలంగాణ
ఈ) జయహో తెలంగాణ

4) అందెశ్రీ తెలంగాణ ఉద్యమ కాలంలో రచించిన ఏ గీతాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించింది ?
అ) జయ జయహే తెలంగాణ
ఆ) జన జాతరలో మన గీతం
ఇ) నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ
ఈ) అమ్మా తెలంగాణమా

5) ప్రసవానంతర వైద్యసేవల కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం ఏది?
అ) అమ్మ ఆరోగ్యం ఆ) అమ్మ కోసం
ఇ) తల్లి - బిడ్డ ఈ) మాతృ సురక్ష

6) అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల గురించి సరైనది ఏది?
అ) సర్కారు బడుల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలు చేపడతాయి
ఆ) గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలతో కూడిన విలేజ్ ఆర్గనైజేషన్స్, పట్టణ ప్రాంతాల్లోని ఏరియా లెవల్ ఫెడరేషన్స్‌కు పాఠశాలల నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తారు
ఇ) బడుల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య అందించేందుకు ఈ కమిటీలు కృషి చేస్తాయి ఈ) పైవన్నీ

7) బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం ఇటీవల ఎందుకు వార్తల్లో ఉంది?
అ) స్వదేశ్ దర్శన్, ప్రసాద్ పథకంలో భాగంగా బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి రూ.4.4 కోట్లు కేటాయించారు
ఆ) Unesco గుర్తింపు లభించింది
ఇ) ప్రధాని సందర్శించారు
ఈ) అ, ఇ

8) రాష్ట్రంలో మహిళల భద్రత కోసం తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ఏది?
అ) 'ట్రావెల్ సేఫ్' (టీ- సేఫ్)
ఆ) సహేలీ (టీ- సహేలీ)
ఇ) ట్రావెల్ సురక్ష (టీ- సురక్ష)
ఈ) ట్రావెల్ ప్రొటెక్షన్ (టీ- ప్రొటెక్షన్)

9) 'కలింగనగర్ జిల్లాకు చెందిన కవి ఎలనాగకు ఏ అనువాద రచనకు కేంద్ర సాహిత్య అవార్డు లభించింది?
అ) సోమర్‌సెట్ మామ్ కథలు: అనువాద కథల సంపుటి
ఆ) ఊహల వాహిని: భారతీయ భాషల కవితలకు తెలుగు అనువాదం
ఇ) 'కథాతోరణం: వివిధ దేశాల భాషల కథల అనువాద సంపుటి
ఈ) గాలిబ్ నాటి కాలం: పవన్ కె. వర్మ రచించిన గాలిబ్ ద మ్యాన్, ద టైమ్ పుస్తకానికి అనువాదం

10) జీరో కమీషన్ ఆధారిత ఆటో క్యాబ్ యాప్ 'మన యాత్రి' వార్తల్లో ఎందుకుంది?
అ) తొలిసారిగా జీరో కమీషన్ ఆధారిత ఆటో క్యాబ్ యాప్ 'మన యాత్రి'ని హైదరాబాద్ టీ హబ్‌లో ప్రారంభించారు
ఆ) కర్ణాటకలో విజయవంతమైన 'నమ్మ యాత్రి' యాప్ దీనికి స్ఫూర్తి
ఇ) ఆటో డ్రైవర్ల నుంచి అత్యధికంగా కమీషన్ తీసుకొంటున్న ఉబెర్, ఓలా వంటి యాప్‌లకు పోటీగా దీన్ని తీసుకువచ్చారు
ఈ) పైవన్నీ

11) అభయహస్తం హామీల అమలుకు ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన' దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కింది ఏ తేదీల మధ్య జరిగింది?
అ) డిసెంబర్ 26 - జనవరి 4
ఆ) డిసెంబర్ 28 - జనవరి 6
ఇ) డిసెంబర్ 24 - జనవరి 3
ఈ) డిసెంబర్ 28 - జనవరి 5

12) ఆర్టీసీ బస్సుల ట్రాకింగ్ కోసం తీసుకొచ్చిన 'గమ్యం' యాప్ గురించి కింది వాటిలో ఏది అసత్యం?
అ) 'గమ్యం' మొబైల్ యాప్ ద్వారా పల్లె వెలుగు మినహా అన్ని బస్సుల ట్రాకింగ్ సాధ్యమవుతుంది
ఆ) ఈ యాప్ ద్వారా అన్ని ఆర్టీసీ బస్సుల ట్రాకింగ్ సాధ్యమవుతుంది
ఇ) బస్ ట్రాకింగ్ సదుపాయంతో పాటు మహిళల భద్రత కోసం కొన్ని ఫీచర్స్ ఇందులో ఉంటాయి. డయల్ 100, 108కి కూడా ఈ యాప్ అనుసంధానం చేసి ఉంటుంది
ఈ) అ, ఇ సత్యం

13) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారకర్తగా తొలిసారి రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించిన ట్రాన్స్‌జెండర్ ఎవరు?
అ) లైలా ఓరుగంటి
ఆ) తమన్నా సింహాద్రి
ఇ) కొండా రుక్మిణి ఈ) షేక్ హసీనా

14) సెప్టెంబర్ 27న వరల్డ్ టూరిజం డేను పురస్కరించుకుని ఉత్తమ పర్యాటక గ్రామాలుగా కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందిన తెలంగాణ రాష్ట్ర గ్రామాలేవి?
అ) పెంబర్తి, చంద్రాపూర్
ఆ) అంకాపూర్, పోచంపల్లి
ఇ) పెంబర్తి, పోచంపల్లి
ఈ) అంకాపూర్, పెంబర్తి

15) గిగ్ వర్కర్ల (ఫుడ్ డెలివరీ, క్యాబ్, ఆటో డ్రైవర్లు)కు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ప్రమాద బీమా, ఉచిత వైద్యం మొత్తాల ఎంత?
అ) రూ.5 లక్షల ప్రమాద బీమాను, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
ఆ) రూ.6 లక్షల ప్రమాద బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం
ఇ) రూ.10 లక్షల ప్రమాద బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం ఈ) పైవేవీ కావు

16) జలాంతర్గాములతో సంభాషించేందుకు ఇండియన్ నేవీకి సంబంధించిన అతి తక్కువ ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ రాడార్ స్టేషన్‌ను తెలంగాణలో ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు?
అ) వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో
ఆ) హైదరాబాద్‌లోని INCOIS ప్రాంగణంలో
ఇ) సికింద్రాబాద్ లోని కంటోన్మెంట్ ఏరియాలో
ఈ) నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ వద్ద

17) మూసీ నది పునరుజ్జీవనానికి ఏ నది ఆదర్శ ప్రణాళికను అనుసరిస్తున్నారు?
అ) లండన్‌లోని 'థేమ్స్' నది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు
ఆ) వారణాసిలోని 'గంగా' నది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు
ఇ) నాసిక్‌లోని 'గోదావరి' నది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు
ఈ) జర్మనీలోని 'రైన్' నది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు

18) తెలంగాణ సాహిత్య అకాడమీ, సాహితీవేత్తల కోసం ఇటీవల ప్రత్యేకంగా ప్రచురిస్తున్న త్రైమాసిక సాహిత్య పత్రిక ఏది?
అ) పునాస ఆ) సాహిత్య సౌరభాలు
ఇ) తెలుగు తెలంగాణం ఈ) సారస

20) కేంద్ర ఆహార భద్రతాప్రమాణాల ప్రాధికార సంస్థ నుంచి 'భోగ్ (బ్లిస్ఫుల్ హైజీనిక్ ఆఫరింగ్ టు గాడ్ సర్టిఫికెట్)' దక్కించుకున్న తెలంగాణ ఆలయాలు ఏవి?
అ) యాదాద్రి, వర్గల్ ఆలయాలు
ఆ) యాదాద్రి, బాసర ఆలయాలు
ఇ) భద్రాచలం, బాసర ఆలయాలు
ఈ) పైవన్నీ

21) బయో ఏషియా సదస్సు- 2024 గురించి కింది వాటిలో సరైనది ఏది?
a. బయో ఏషియా సదస్సు అనేది జీవశాస్త్రాలు, ఔషధ రంగానికి సంబంధించి ఆసియాలో అతి పెద్ద లైఫ్-సైన్సెస్, హెల్త్‌కేర్ ఫోరం
b. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా ఈ సదస్సును నిర్వహిస్తుంది. ఈ ఏడాది థీమ్ 'Transforming Life Sciences with Data and AI'
c. బయో ఏషియా 2024 సదస్సులో నోబెల్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ గ్రెగ్ ఎల్ సెమెంజాకు ఈ ఏడాది జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు
అ) పైవన్నీ సరైనవే ఆ) a, c సరైనవి
ఇ) b, c సరైనవి ఈ) a, d సరైనవి

23) హైదరాబాద్‌లోని లాడ్‌బజార్ లక్క గాజులకు లభించిన భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ రిజిస్ట్రేషన్స్ ట్యాగ్) కు సంబంధించి కిందివాటిలో సరైనది ఏది?
1. తెలంగాణ రాష్ట్రం నుంచి భౌగోళిక గుర్తింపు లభించిన వాటిలో ఇది 17వ వస్తువు
2. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని కంట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్, డిజైన్స్ అండ్ ట్రేడ్‌మార్క్స్ శాఖ లక్క గాజులకు భౌగోళిక గుర్తింపును మంజూరు చేసింది
3. ఇటువంటి లక్క గాజులనే రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లలో కూడా తయారుచేస్తారు
4. హైదరాబాద్‌కు చెందిన క్రిసెంట్ హస్త కళా కళాకారుల సంక్షేమ సంఘానికి లక్క గాజులకు సంబంధించి భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్-జీఐ) సర్టిఫికెట్ అందజేశారు
అ) పైవన్నీ సరైనవే
ఆ) 1, 2 సరైనవి
ఇ) 1, 2, 3 సరైనవి
ఈ) 1,2,4 సరైనవి

24) కింది వాటిలో సరికానిది ఏది?
1. ఇటీవల సూర్యాపేట జిల్లాలో శాతవాహనుల సామంతులైన మహాతలవరులకు సంబంధించిన 2 వేల ఏండ్ల కిందటి 3,700 సీసపు నాణేలను పురావస్తు పరిశోధకులు వెలికితీశారు
2. ఇటీవల తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపురంలో కళ్యాణ చాళుక్య రాజవంశానికి చెందిన కన్నడ శాసనం లభ్యమైంది. కళ్యాణ చాళుక్య చక్రవర్తి 'భూలోకమల్ల' సోమేశ్వర-III కుమారుడు తైలప కాలంలో జూన్ 8, 1134 CE లో ఈ శాసనం వేయించినట్లు అందులో ఉంది
3. ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో రెండువేల ఏళ్ల నాటి వెండితో తయారు చేసిన ప్రాచీన నేత పని ముట్టు 'స్పూల్స్' గుర్తించారు. దీన్ని పట్టుచీరలు నేయడానికి వినియోగించేవారు
అ) 1 ఆ) 2
ఇ) 3 ఈ) 2, 3

25) కింది వాటిలో సరైనవి ఏవి?
1. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ డెయిరీ ప్రారంభమైంది
2. తెలంగాణలోని పోచంపల్లి ఇక్కత్ చేనేత ఉత్పత్తికి భౌగోళిక గుర్తింపును మరో 10 ఏళ్లు పునరుద్ధరించారు
3. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC)కు ప్రతిష్ఠాత్మక నేషనల్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డుల్లో (2022-23) రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణలో ప్రథమ బహుమతులు లభించాయి
4) పైవన్నీ
అ) 1, 2 ఆ) 1, 3
ఇ) 4 ఈ) 3

26) సరైన వాటిని జతపర్చండి?
a. జయరాజ్ 1. 'దాశరథి కృష్ణమాచార్య పురస్కారం
b. సుద్దాల అశోక్ తేజ 2. కాళోజీ పురస్కారం
c. అయాచితం నటేశ్వరశర్మ 3. డా.సి.నారాయణరెడ్డి సాహిత్య పురస్కారం
d. మద్దిక సుబ్బారెడ్డి 4. శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు
అ) a-2, b-3, c-1, d-4
ఆ) a-1, b-4, c-2, d-3
ఇ) a-1, b-2, c-3, d-4
ఈ) a-4, b-3, c-1, d-2

27) దేశవ్యాప్తంగా 2023-24లో వంద శాతం గ్రామ పంచాయతీల్లో, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు పూర్తిచేసిన రాష్ట్రాల్లో, ప్రథమ స్థానంలో నిలిచిన రాష్ట్రాలేవి?
అ) తెలంగాణ, కేరళ
ఆ) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
ఇ) తెలంగాణ, గుజరాత్
ఈ) తెలంగాణ, రాజస్థాన్

29. సరికాని జవాబును ఎన్నుకోండి?
అ) అరుదైన పక్షి స్పర్-వింగ్ లాప్‌వింగ్ (SPUR-WINGED LAPWING)ను దేశంలోనే తొలిసారి వరంగల్‌లో గుర్తించారు
ఆ) ఉత్తరాఫ్రికా, మధ్యప్రాచ్య, మధ్యధరా ప్రాంతాల్లో ఉండే ఈ పక్షి, చలికాలంలో అక్కడ ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం వల్ల భారతదేశానికి వలస వచ్చింది
ఇ) దీని శాస్త్రీయ నామం: వానెల్లస్ స్పినోసస్ (Vanellus spinosus)
ఈ) దీని IUCN స్థితి: endangered (అంతరించే స్థితిలో ఉంది)

30) కిందివాటిలో సరైనది ఏది?
a. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది
b. హైదరాబాద్ అబిడ్స్‌లో ఆదివాసీ పోరాట యోధుడు రాంజీగోండ్ పేరిట ప్రత్యేకంగా మ్యూజియం ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంలో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల వివరాలు, చరిత్ర, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుంది
c. రాష్ట్రంలో తొలిచరిత్ర గ్రంథాలయాన్ని (అస్మక చరిత్ర గ్రంథాలయాన్ని) నిజామాబాద్‌లో ప్రారంభించారు. కందకుర్తి యాదవ రావు 60 ఏళ్లుగా పోగుచేసిన నాలుగు వేలకుపైగా చరిత్ర పుస్తకాలను తన ఇంటిని చరిత్ర గ్రంథాలయ నిర్వహణ కోసం ఉచితంగా కేటాయించారు
అ) a ఆ) a, b
ఇ) b ఈ) పైవన్నీ

22) కింది నియామకాలను జత పర్చండి ?

a. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్	1. కల్వకొలను శ్రీనివాస్ రెడ్డి
b. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్	2. ఒబేదుల్లా కొత్వాల్
c. తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్	3. సిరిసిల్ల రాజయ్య
d. ఇటలీలో భారత రాయబారిగా తెలంగాణకు చెందిన అధికారి	4. వాణీ సర్రాజు

అ) a-3, b-2, c-1, d-4 ఆ) a-1, b-2, c-3, d-4
ఇ) a-1, b-4, c-3, d-2 ఈ) a-2, b-3, c-1, d-4

28) కింది వాటిని జతపర్చండి.

1. AICTE, వీ బాక్స్ రూపొందించిన భారతదేశ నైపుణ్య నివేదికలో ఉద్యోగ నైపుణ్యాలున్న యువతలో తెలంగాణ స్థానం	a. 6
2. టేస్ట్ అట్లాస్ ప్రకటించిన ప్రపంచవ్యాప్త బెస్ట్ ఫుడ్ సిటీల జాబితాలో హైదరాబాద్ ర్యాంకు	b. 39
3. గత మూడేళ్లలో మన దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో తెలంగాణ స్థానం	c. 7
4. ఎకోరాప్ సంస్థ 3ఐ (ఇండియా, ఇంక్యుబేటింగ్, ఇన్నోవేషన్స్) పేరుతో విడుదల చేసిన నివేదికలో ఇన్నోవేషన్‌లో (ఆవిష్కరణల్లో) తెలంగాణ స్థానం	d. 1

అ) 1-a, 2-b, 3-c, 4-d ఆ) 1-b, 2-a, 3-d, 4-c
ఇ) 1-d, 2-c, 3-b, 4-a ఈ) 1-c, 2-d, 3-a, 4-b

మే 30వ తేదీ తరువాయి..

51. కొలంబో సెక్యూరిటీ కాంక్లేవ్‌లో ఏయే దేశాలు కలవు?
అ) ఇండియా, శ్రీలంక, బంగ్లాదేశ్, చైనా
ఆ) ఇండియా, శ్రీలంక, మాల్దీవ్స్, మారిషస్
ఇ) ఇండియా, శ్రీలంక, చైనా, మారిషస్
ఈ) ఇండియా, శ్రీలంక, మాల్దీవ్స్, బంగ్లాదేశ్

52. హారిజన్-2047 వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ గురించి సరైనవి ఏవి?
a. 2023, జూలైలో ప్రధాని మోదీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఇది సంతకం చేయబడింది.
b. ఇది ఫ్రాన్స్ మద్దతుతో భారతదేశ రక్షణ, పారిశ్రామిక, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడం, ఇండో-పసిఫిక్ లో సహకారాన్ని బలోపేతం చేయడం, అంతరిక్ష రంగంలో సహకార ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి పెడుతుంది
c. భారత్-ఫ్రాన్స్ దౌత్య సంబంధాల స్వర్ణోత్సవ సంవత్సరం అయిన 2047 వరకు ఇది అమల్లో ఉంటుంది
d. భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది సంవత్సరం 2047 వరకు ఇది అమల్లో ఉంటుంది
అ) పైవన్నీ ఆ) a, b, c
ఇ) a, b, d ఈ) b, d

53. చాబహార్ పోర్ట్ గురించి సరైనవాటిని గుర్తించండి?
a. ఇరాన్‌లోని సుస్టాన్ బెలూచిస్తాన్ ప్రావిన్స్ లో ఉంది
b. దీనిలో ఒక టెర్మినల్‌ను నిర్వహించే 10 సంవత్సరాల కాంట్రాక్ట్ ఇటీవల భారత్ దక్కించుకొంది
c. ఈ పోర్ట్‌కు సంబంధించి 2003లో భారత్ ప్రయత్నాలు ఆరంభించింది
d. ఈ పోర్ట్ ద్వారా భారత్‌కు అఫ్ఘానిస్థాన్, మధ్యప్రాచ్యం, యూరప్ మార్కెట్లు మరింత చేరువవుతాయి
అ) a, b, c, d ఆ) a, c, d
ఇ) b, d ఈ) b, c

54. చైనా ముత్యాలహార వ్యూహంలోని వివిధ దేశాల ఓడరేవులు, అవి ఉన్న దేశాలతో జతపర్చండి?

a. గ్వాదర్	1. బంగ్లాదేశ్
b. హంబన్ తోట	2. మాల్దీవ్స్
c. చిట్టగాంగ్ పోర్ట్	3. శ్రీలంక
d. కోకో ఐలాండ్స్	4. మయన్మార్
	5. పాకిస్థాన్

అ) a-1, b-2, c-3, d-4
ఆ) a-2, b-1, c-5, d-4
ఇ) a-3, b-2, c-5, d-4
ఈ) a-5, b-3, c-1, d-4

55. భారతదేశంతో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి ఎవరు?
అ) అమెరికా ఆ) చైనా
ఇ) ఇరాన్ ఈ) యూఏఈ

56. కింది వాటిలో భారతదేశ బయో ఫ్యూయల్ ప్రోత్సాహక పథకాలేవి?
a. PM జీవన్ యోజన b. సతత్
c. గోవర్ధన్ స్కీమ్ d. హరిత ఇంధన్
అ) a, b, c, d ఆ) a, b, c
ఇ) a, c, d ఈ) b, c, d

57. MAHARISHI ప్రోగ్రామ్ దేనికి సంబంధించింది?
అ) యోగా ఆ) చిరుధాన్యాలు
ఇ) ఆయుర్వేద వైద్యం ఈ) సిద్ధ వైద్యం

58. ఎర్ర సముద్రం సరిహద్దు దేశాలేవి?
a. ఈజిప్ట్ b. సౌదీ అరేబియా
c. యెమెన్ d. సూడాన్
e. ఎరిత్రియా f. జిబౌటి
అ) పైవన్నీ ఆ) a, b, c, d, f
ఇ) a, c, d, e, f ఈ) b, c, d, e, f

59. నల్లసముద్రంతో సరిహద్దు లేని దేశం ఏది?
a. రష్యా b. ఉక్రెయిన్
c. జార్జియా d. టర్కీ
e. బల్గేరియా f. రొమేనియా
g. అల్బేనియా
అ) g ఆ) f
ఇ) e ఈ) c

60. ఏ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'Order of the Druk Gyalpo' ను ప్రధాని మోదీ స్వీకరించారు?
అ) ఫ్రాన్స్ ఆ) భూటాన్
ఇ) ఇటలీ ఈ) ఇరాన్

61. షెర్పాలు కీలక పాత్ర పోషించే సమావేశం ఏది?
అ) బ్రిక్స్ ఆ) బిమ్స్‌టెక్
ఇ) జి-20 ఈ) కాప్ సమావేశాలు

62. జి 7 దేశాలేవి?
అ) కెనడా, ఫ్రాన్స్, అమెరికా, జర్మనీ, ఇటలీ, ఇజ్రాయెల్, బ్రిటన్
ఆ) కెనడా, ఫ్రాన్స్, అమెరికా, రష్యా, ఇటలీ, జపాన్, బ్రిటన్
ఇ) కెనడా, ఫ్రాన్స్, అమెరికా, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్
ఈ) కెనడా, ఫ్రాన్స్, అమెరికా, జర్మనీ, ఇటలీ, చైనా, బ్రిటన్

63. ఇండో-పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్ గురించి సరైన వాటిని ఎన్నుకోండి?
a. దీనికి అమెరికా నాయకత్వం వహిస్తుంది
b. దీనిలో ప్రస్తుతం 14 భాగస్వామ్య దేశాలున్నాయి
c. దీనిలో ట్రేడ్ సప్లయ్ చైన్స్, క్లీన్ ఎనర్జీ, ఫెయిర్ ఎకానమీ అనే 4 పిల్లర్లు ఉన్నాయి
d. భారత్ దీనిలో సభ్యత్వం కలిగి ఉంది. ట్రేడ్ మినహా మిగతా అన్ని పిల్లర్లలో జతచేరడం జరిగింది. ట్రేడ్‌లో కేవలం అబ్జర్వర్‌గా మాత్రమే ఉంది
అ) పైవన్నీ ఆ) b, c, d
ఇ) a, b, c ఈ) a, c, d

64. SAMEEP ప్రోగ్రామ్ గురించి సరైనది ఏది?
అ) విదేశీ సంబంధాల మంత్రిత్వ శాఖ అధికారులు తాము చదువుకున్న విద్యాలయా లకు వెళ్లి భారత విదేశీ విధానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించే పథకం
ఆ) విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు సహాయం చేయడానికి ఉద్దేశించిన పథకం
ఇ) ఉన్నత విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు సందేహాలు తీర్చే పథకం
ఈ) విద్యార్థులను పారిశ్రామిక ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించే పథకం

65. అరబ్ లీగ్ ఇనీషియేటివ్ 2002 ఎందుకు వార్తల్లో ఉంది?
అ) అంతర్జాతీయంగా ఒకతాటిపై నిలబడి, ఒక కూటమిగా ఉండటానికి
ఆ) అరబ్ దేశాల మధ్య వాణిజ్య పటిష్ఠతకు
ఇ) అరబ్ దేశాల మధ్య వివాద పరిష్కారానికి
ఈ) ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య యుద్ధం కారణంగా

66. ఆర్కిటిక్ కౌన్సిల్ గురించి సరైనవి ఏవి?
a. దీనిలో ఇండియా భాగస్వామి
b. దీనిలో ఇండియా కేవలం పరిశీలకురాలు మాత్రమే
c. ఇటీవల ఇండియాకు ఆర్కిటిక్ ప్రాంతంలో ఉన్న వనరులను వినియోగించుకోవడానికి, పరిశోధనలు చేపట్టడానికి అవకాశం దక్కింది
d. ఇకపై స్వాల్‌బార్డ్ ఆర్చిపెలాగోలో భారత్ పరిశోధనలు చేపట్టవచ్చు
అ) a, c, d ఆ) b, c, d
ఇ) a, b, c, d ఈ) b, d

67. వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్‌కు సంబంధించి సరైన వాటిని ఎన్నుకోండి?
a. చైనా సరిహద్దుల్లోని భారత ప్రాంతాలకు చైనీస్ పేర్లు పెట్టి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న చైనాను నిలువరించేందుకు ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు
b. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, లడఖ్ ప్రాంతాల్లో అమల్లో ఉంది
c. హోమ్ మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఇది అమలవుతుంది
d. వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్‌కు బోర్డర్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు సంబంధం
అ) a, b ఆ) b, c, d
ఇ) a, b, c ఈ) పైవన్నీ

68. BIMSTEC గురించి సరికానిది ఏది?
a. సార్క్‌కు ప్రత్యామ్నాయంగా దీన్ని ఏర్పాటు చేశారు
b. ఈ కూటమిలో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, థాయిలాండ్, భూటాన్, నేపాల్ ఉన్నాయి
c. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది
d. BIMSTEC-2024 సదస్సు భారత్‌లో జరగనుంది
అ) a, d ఆ) a, c
ఇ) c ఈ) d

69. గల్ఫ్ ఆఫ్ గినియా సరిహద్దు దేశాలేవి?
అ) నైజీరియా, కామెరూన్, గబాన్, శావటోమ్ & ప్రిన్స్ పే
ఆ) నైజీరియా, కామెరూన్, గబాన్, సూడాన్
ఇ) గినియా, నైజీరియా, కామెరూన్, ఈజిప్ట్
ఈ) గినియా, నైజీరియా, సూడాన్, ఈజిప్ట్



సమాధానాలు

1-ఈ	2-ఇ	3-అ	4-అ	5-ఆ
6-ఈ	7-అ	8-అ	9-ఈ	10-ఈ
11-ఆ	12-ఈ	13-అ	14-అ	15-అ
16-అ	17-అ	18-అ	20-అ	21-ఈ
22-అ	23-అ	24-ఇ	25-ఇ	26-అ
27-అ	28-అ	29-ఈ	30-ఈ.	

సమాధానాలు

51-ఆ	52-అ	53-అ	54-ఈ,
55-ఆ	56-ఆ	57-ఆ	58-అ
59-అ	60-ఆ	61-ఇ	62-ఇ
63-అ	64-అ	65-ఈ	66-ఆ
67-ఈ	68-ఇ	69-అ	

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐపీఎస్
అకాడమీ, హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐసీటీ హైస్కూల్‌లో...

హైదరాబాద్‌లోని ఐఐసీటీ జెడ్ఎం హైస్కూల్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 6
- **పోస్టులు:** ఇంగ్లిష్, మ్యాథ్స్, ఇంగ్లిష్&సోషల్, హిందీ, పీఈటీ
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** జూన్ 7
- **వెబ్‌సైట్:** https://www.iict.res.in

యూపీఎస్సీ...

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 312
- **పోస్టులు:** గ్రేడ్-3 స్పెషలిస్ట్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్ తదితరాలు
- **విభాగాలు:** ఫోరెన్సిక్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆప్తాల్మాలజీ, ఆర్థోపెడిక్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

ఆర్‌సీఐ స్కూల్‌లో...

**హైదరాబాద్‌లోని డిఫెన్స్ ల్యాబొరేటరీ స్కూల్, ఆర్‌సీఐలో అడ్‌హక్ ప్రాతిపదికన కింది